ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

గురువారం 05 నవంబర్ 2026

పేదోళ్ల ఇంట దీపావళి..రేవంత్ కొత్త పిలుపు!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 05:

ఇందిరమ్మ ఇళ్లలో ఈసారి దీపాల పండుగకు సీఎం రేవంత్ సరికొత్త పిలుపునిచ్చారు. పేదోళ్ల సొంతింటి కల నెరవేరిన వేళ.. వారి ఇంట్లోనే దీపావళి జరుపుకుందామంటూ 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' నినాదం ఇచ్చారు. తాను స్వయంగా లబ్ధిదారులతో పండుగ చేసుకుంటానని ఎక్స్ వేదికగా ప్రకటించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులు సైతం బస్తీల్లోని ఇందిరమ్మ ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులతో కలిసి పండుగ చేసుకోవాలని పిలుపునిచ్చారు. పేదోళ్ల ఇంట వెలుగులు.. సర్కారోళ్లతో సంబురాలు అన్నట్టుగా సీఎం నిర్ణయం లబ్ధిదారుల్లో కొత్త జోష్ నింపుతోంది.





కరువొచ్చినా కంగారుండదు .. డెడ్ స్టోరేజీ నుంచే నీళ్లు!

2లో..



రాహుల్‌కు అమిత్ షా సవాల్.. వీధులు కాదు పార్లమెంటే అసలు ఫైటింగ్ అడ్డా!

2లో..



మెట్రో రైళ్లకు మోదీ సర్కార్ స్పీడు.. ఐదు నగరాల నుంచి 26 నగరాలకు దూకుడు!

2లో..



ట్రంప్‌కు బ్లూ సునామీ షాక్..ఓటమి ఒకవైపు.. మీమ్స్ మోత మరోవైపు!

3లో..

సీఎం సార్ క్లాస్ పీకినా..

సీన్ మారే సీన్!



- గబ్బు దర్బార్ గా..అంబర్ పేట!
- చెత్త బండ్లు వస్తున్నయ్..పోతున్నయ్.. !
- కంపు మాత్రం పర్మినెంట్!
- చెత్త కుప్పలతో యాడ చూసినా కంపు కంపు!
- ఇంటింటికీ చెత్త సేకరణ ఉత్తమాటేనా..?
- వీధుల్లో పేరుకుపోతున్న వ్యర్థాల ముచ్చటేంది?

ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, నవంబర్ 05: అరే భాయ్... హైదరాబాద్‌ను గోల్డెన్ సిటీ, క్లీన్ సిటీ చేస్తామని మన సీఎం రేవంత్‌రెడ్డి సాబ్ అధికారులకు గట్టిగనే క్లాస్ పీకిండు. కానీ అంబర్‌పేటలో మాత్రం సీన్ అట్లనే ఉంది! సీఎం సార్ ఆర్డర్లు ఇస్తే ఏంది, అధికారుల చెవులకు ఏందో మట్టి కొట్టుకుపోయినట్లుంది. ఇయ్యాల మన గల్లీల్లో పరిస్థితి చూస్తే మైండ్ బ్లాంక్ అయితది!

యాడి చెత్త ఆడనే.. దోమల ఊరమాస్ దావత్!

ప్రతి ఇంటికి చెత్త బండి వస్తదట... కానీ ఆ బండ్లు ఎక్కడ గిరుగుతున్నాయో ఆ దేవుడికే తెలియాలి.బస్తీల్లో చూస్తే చెత్త కుప్పలే రాజ్యమేలుతున్నాయి. మూలనున్న చెత్త కంపుతో దోమలు ఊరమాస్‌గా దావత్ చేసుకుంటున్నయ్..కంపు భరించలేక జనం బేజారై బకాస్ అయిపోతుండ్రు. పేపర్ల మీద రికార్డులు పక్కానే కానీ, ఫీల్డ్‌లో మాత్రం చెత్త పర్వతాలే దర్శనమిస్తున్నయ్.

రివ్యూలు సూపర్.. గ్రౌండ్‌లో పని జీరో!

ఏసీ రూమ్‌లలో రివ్యూ మీటింగ్‌లు, మాటల కోటలు దాటుతున్నాయి. కానీ గ్రౌండ్ లెవెల్‌లో పని మాత్రం సున్నా చుట్టేస్తున్నారు.రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో ఇష్టారీతిన నిర్మాణ వ్యర్థాలు పడేస్తున్నా పట్టీపట్టించుకునే నాథుడే లేడు! అంబర్‌పేట ప్రజల సవాలేందంటే.."మాకు మీ నీతి ముచ్చట్లు .. పేపర్ ప్రకటనలు కాదు భాయ్... మా వీధులు క్లీన్‌గా ఉండాలి. ఈ చెత్త గోసకు పర్మినెంట్ సెల్యూషన్ ఎప్పుడు చూపుతారు జీహెచ్ఎంసీ సార్లు?"

చావు ఇంటా చీకటి..

పేదోళ్లకు కాలేరు వెలుగు భరోసా!



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 05

:అంబర్‌పేటలో ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అండగా నిలుస్తున్నారు. ఇంట్లో మనిషి చనిపోతే అంత్యక్రియల ఖర్చులకు ఇబ్బంది పడే కుటుంబాలకు సొంత పైసలతో సాయం చేస్తూ మానవత్వం చాటుకుంటున్నారు. అక్టోబర్ ఒక్క నెలలోనే రూ.1.35 లక్షల ఆర్థిక సాయం అందించి పెద్ద మనసు చూపారు. కష్టమొస్తే నేనున్నానంటూ భరోసా ఇస్తూ, పేదోళ్ల కన్నీళ్లు తుడుస్తున్నారు. పదవి అంటే పెత్తనం కాదు.. ఆపదలో ఆదుకోవడమే అసలైన ప్రజాసేవ అని తన చేతలతో కాలేరు వెంకటేశ్ చాటుకుంటున్నారు.

పూర్వీకుల సమాధులకు దీపావళి వెలుగులు!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 05:



అంబర్‌పేట మోహిని చెరువు హిందూ శ్మశానవాటికలో పిచ్చిమొక్కల తొలగింపు పనులు షురూ అయ్యాయి. దీపావళి సందర్భంగా పూర్వీకుల సమాధుల వద్ద పూజలు నిర్వహించే ఆనవాయితీ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్ కుమార్ గురువారం పనులను పర్యవేక్షించారు. అంబర్‌పేట బస్తీల ప్రజలు తమ పూర్వీకుల సమాధుల దగ్గర మొలిచిన పిచ్చిమొక్కలను తొలగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీహెచ్ఎంసీ ద్వారా వీధి దీపాల మరమ్మతులతో పాటు తాత్కాలిక హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. పండుగ వేళ పూర్వీకుల స్మృతికి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.



కీలక ఫైళ్లకు కేబినెట్ క్లియరెన్స్!..గ్లోబల్ సమ్మిట్--2026 ఏర్పాట్లపై ఫోకస్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 05

: సచివాలయంలో రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ.. రాష్ట్ర రాజకీయాలు, ఆర్థిక అంశాలపై హాట్ హాట్ చర్చలు. ఫ్యూచర్ సిటీలో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 ఏర్పాట్లపై ప్రధాన ఫోకస్. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం భూసేకరణ పరిహారం, రుణ నిధుల విడుదలపై కీలక సమాలోచనలు. ఎల్‌నినో ఎఫెక్ట్‌తో పడిపోతున్న భూగర్భ జలాలు, తాగునీటి ఎద్దడిపై ముందస్తు చర్యలపై చర్చ. అత్యవసర ఆర్డినెన్సులు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఖాళీల భర్తీపైనా కేబినెట్ దృష్టి సారించింది.

వంజరి ఆత్మగౌరవానికి కోటి కానుక!

ఎమ్మెల్యే కాలేరు కృషికి సర్కారు గ్రీన్‌సిగ్నల్..

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 05:



బీసీల ఆత్మగౌరవానికి రేవంత్ సర్కారు పెద్దపీట వేసింది. హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల భవనాలకు రూ.88.50 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఇందులో వంజరి ఆత్మగౌరవ భవనానికి ప్రత్యేకంగా రూ.కోటి మంజూరు కావడం హైలైట్!.. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నేతృత్వంలో తెలంగాణ వంజరి సంఘం ప్రతినిధులు కాలేరు నరేందర్, కొండల్, కాలేరు అమరేందర్, భానుక అంజనేయులు, కాలేరు సురేష్ తదితరులు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వీహెచ్ చేతుల మీదుగా నిధుల మంజూరు లెటర్ అందుకున్నారు. కాలేరు ప్రయత్నానికి ఫలితం దక్కడంతో వంజరి సంఘంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.



తెలంగాణకు కేంద్రం దీపావళి గిఫ్ట్..

రూ.3,892 కోట్ల ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్.. హైదరాబాద్‌కు గోదావరి జలాలు!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 05:తెలంగాణ అభివృద్ధికి కేంద్రం భారీ గిఫ్ట్ ఇచ్చింది. మొత్తం రూ.3,892 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేసింది. ఇందులో రూ.873 కోట్లు కేంద్రం సమకూర్చనుంది. హైదరాబాద్‌కు గోదావరి జలాల తరలింపునకు రూ.1,922 కోట్లు, వరంగల్ వరద కాల్వలకు రూ.1,465 కోట్లు కేటాయించారు. వరంగల్ కోట పునరుద్ధరణకు రూ.209 కోట్లు, హనుమకొండ అభివృద్ధికి రూ.168 కోట్లు, అలంపూర్ ఆలయ పర్యాటక అభివృద్ధికి రూ.57 కోట్లు మంజూరయ్యాయి. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద ఈ పనులు చేపట్టనున్నారు. భాగ్యనగర దాహం తీరడంతో పాటు వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్న ఆశలు చిగురిస్తున్నాయి.

ఇయ్యాల్టి న్యూస్
NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

దలాల్ వీధిలో దావత్ జోష్.. మదుపర్లకు పైసల సునామీ!

సెన్సెక్స్ 2,009 పాయింట్ల జంప్.. నిఫ్టీకి 24,536 దగ్గర క్లోజింగ్!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 05

:గ్లోబల్ మార్కెట్లలో పాజిటివ్ సంకేతాలు.. యుద్ధం టెన్షన్ తగ్గొచ్చన్న ఆశలు.. విదేశీ మదుపర్ల కొనుగోళ్లతో దలాల్ వీధిలో గురువారం బుల్లిష్ జోష్ దూసుకొచ్చింది. బ్యాంకింగ్, ఆటో, ఫైనాన్స్, రియల్టీ షేర్లలో కొనుగోళ్ల దుమారం రేపడంతో సెన్సెక్స్ ఏకంగా 2,008.61 పాయింట్లు ఎగబాకి 79,310.01 దగ్గర ముగిసింది. నిఫ్టీ 576 పాయింట్లు పెరిగి 24,536.60 వద్ద సెటిలైంది. మదుపర్ల సంపద ఒక్కరోజే రూ.8 లక్షల కోట్లకు పైగా పెరిగింది. బజాజ్ ఫైనాన్స్ టాప్ గేర్‌లో దూసుకెళ్లగా, ఐసీఐసీఐ, మారుతి షేర్లు సైతం అదరగొట్టాయి. విదేశీ మదుపర్లు రెండు రోజుల్లో రూ.14 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టడంతో మార్కెట్‌లో ఫుల్ జోష్ నెలకొంది. ముడిచమురు ధరల తగ్గుదల కూడా మార్కెట్‌కు కలిసొచ్చింది.

భూగర్భ జలాలకు ఇక ఫుల్ సెక్యూరిటీ !

బడ్జెట్‌కు ఢోకా లేదు.. బోర్లకు భరోసా ఇస్తామంటున్న ఉత్తమ్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 05:



రేపటి నీటి కష్టాలకు ఇప్పుడే చెక్ పెట్టాలె.. భూగర్భ జలాల్ని బచావ్ చేయాలె అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు హుకుం జారీ చేశారు. కరువు కాటకాలు రాకముందే జల సంరక్షణకు పక్కా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. రాజస్థాన్ జల పాఠాలు.. మహారాష్ట్ర నీటి బాటలు అధ్యయనం చేసి తెలంగాణలోనూ అమలు చేయాలన్నారు. అవసరమైతే కేటాయించిన బడ్జెట్‌కు మించి నిధులిస్తామని భరోసా ఇచ్చారు. జిల్లా అధికారులతో ప్రత్యేక భేటీలు పెట్టి భూగర్భ జలాల పరిస్థితిపై రిపోర్టులు తెప్పించాలని ఆదేశించారు. మొత్తానికి బోర్లలో నీళ్లు అడుగంటకుండా.. భవిష్యత్ తరాలకు నీటి గ్యారంటీ ఇవ్వడమే సర్కారు టార్గెట్!

ఓటు కోసం ఇక ఎస్ఐఆర్ లొల్లి అక్కర్లే !

ఫారం--6 నుంచి డిక్లరేషన్ డీ లింక్.. ఈసీ కొత్త రూల్స్ అమలు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 05:



కొత్త ఓటు కావాలంటే ఇక ఆన్‌లైన్‌లో ఫారం--6 నింపితే చాలు.. ఎస్ఐఆర్ డిక్లరేషన్ తలనొప్పిని ఈసీ పక్కకు పెట్టింది. ఫారం--6తో దానికి లింకు కట్ చేసి, విడిగా సమర్పించేలా కొత్త విధానం తెచ్చింది. ఈ రూల్ అన్ని రాష్ట్రాలకూ వర్తిస్తుందని స్పష్టం చేసింది. అటు అధికారుల మీటింగులకు ముందే అజెండా.. తర్వాత మినిట్స్ తప్పనిసరి. విదేశీ టూర్లకు ఈసీ పర్మిషన్ కూడా కంపల్సరీ చేసింది. కొత్త ఐటీ మాడ్యూళ్లకు ప్రత్యేక కమిటీ స్ట్రూటినీ తర్వాతే గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. మొత్తానికి ఎన్నికల సంఘంలో పారదర్శకతకు కొత్త పంచ్ ఇచ్చింది.



ఆర్ఆర్ ట్యాక్స్..

బీజేపీకి బీటీ పెట్టిన కేటీఆర్!

మోదీ సాబ్.. అమిత్ షా భాయ్.. విమర్శలేనా..? యాక్షన్ ఏదీ!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 05:

తెలంగాణ రాజకీయాల్లో ఆర్ఆర్ ట్యాక్స్ పంచాయితీ మళ్లీ హాట్ టాపిక్ అయింది.. చదరపు అడుగుకు రూ.200 వసూళ్లంటూ రియల్ ఎస్టేట్ వర్గాల్లో టాక్ నడుస్తోందని కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌కు వచ్చినప్పుడల్లా రేవంత్ సర్కారుపై గాండ్రించే మోదీ, అమిత్ షాలు.. మరి చర్యలకు ఎందుకు జంకుతున్నారని నిలదీశారు. కాంగ్రెస్‌తో బీజేపీకి లోపాయికారీ దోస్తీ ఉందా అంటూ డౌట్ లేవనెత్తారు. ఆరోపణలు నిజమైతే విచారణకు ఆదేశించాలే గానీ, మైకుల ముందు డైలాగులెందుకు అని ప్రశ్నించారు. అటు కాంగ్రెస్ ఖండన.. ఇటు బీజేపీ విమర్శలు.. మధ్యలో బీఆర్ఎస్ కౌంటర్లతో తెలంగాణ పాలిటిక్స్ హీటెక్కినయ్.



మదర్సాలో మాసాబ్ మాస్క్ తొలగిందా..?

పదకొండేళ్ల బాలుడిపై లైంగిక వేధింపుల ఆరోపణలు.. పోక్సో కేసుతో పోలీసుల ఎంట్రీ!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 05

:పాతబస్తీలో దారుణ ఆరోపణలు కలకలం రేపినయ్ భాయ్! మదన్నపేట పరిధిలోని కుర్మగూడ మదర్సాలో అరబిక్ పాఠాలు చెప్పే మౌల్సాబ్‌పై 11 ఏళ్ల బాలుడిని లైంగికంగా వేధించాడనే ఫిర్యాదు వచ్చింది. మొబైల్‌లో అశ్లీల దృశ్యాలు చూపించి, అసభ్యంగా ప్రవర్తించి, విషయం బయటపెడితే బెదిరించినట్లు బాలుడి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో నిందితుడు మాసి హుజ్జామాపై బీఎన్ఎస్ సెక్షన్లు, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. బాలుడి వాంగ్మూలం తీసుకుని భరోసా కేంద్రానికి తరలించారు. ఆరోపణలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చిన్నారుల భద్రతపై ఈ ఘటన తీవ్ర ఆందోళన రేపుతోంది.

కరువొచ్చినా కంగారుండదు .. డెడ్ స్టోరేజీ నుంచే నీళ్లు!

ఎస్ఎల్బీసీ పూర్తయితే శ్రీశైలం నీళ్లతో పాలాలకు జలకళ.. కోమటిరెడ్డి భరోసా!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 05



:ఎంత కరువు వచ్చినా రైతన్నకు నీటి కష్టాలు రానివ్వమంటున్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తయితే శ్రీశైలం డెడ్ స్టోరేజీ నుంచీ నీళ్లు లిఫ్ట్ చేసి పొలాలకు పారిస్తామన్నారు. గత పాలకుల హయాంలో ఆగిన పనులకు మళ్లీ స్పీడు పెంచామన్నారు. బ్రాహ్మణ వెల్లెంల ద్వారా ఇప్పటికే 35 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని, లక్ష ఎకరాల లక్ష్యంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. ఏఎంఆర్పీ కాలువల లైనింగ్‌కు రూ.450 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. కాలువలు, రిజర్వాయర్లు పూర్తయితే బోర్లకూ రీచార్జ్ ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. నల్లగొండ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

వీసా రూల్స్‌కు కేంద్రం రిపేర్లు..

విదేశీయులకు అప్లికేషన్ ఇక ఈజీ !

13 కేటగిరీలు 9కి కట్.. ఫారమ్ భారం 70 శాతం తగ్గింపు ప్లాన్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 05:



భారత్ వీసా సిస్టమ్‌కు కేంద్రం కొత్త లుక్ ఇస్తోంది.. విదేశీయులు, ఎన్నారైలకు వీసా ప్రాసెస్ ఇక ఫాస్ట్.. ఫార్మాలిటీస్ లైట్ చేయాలని మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం ఉన్న 13 వీసా కేటగిరీలను 9కి, 49 ఉప విభాగాలను 23కి కుదించే యోచనలో ఉంది. అప్లికేషన్ ఫారమ్‌లో వివరాల భారం ఏకంగా 70 శాతం తగ్గించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. పాత 2019 వీసా మాన్యువల్‌కు గుడ్‌బై చెప్పి, 2027 నాటికి కొత్త డిజిటల్ రూల్స్ అమల్లోకి తెచ్చే కసరత్తు జరుగుతోంది.

ట్రంప్ ఓటమి ఎఫెక్ట్.. వాన్స్ కొత్త రాజకీయ గేమ్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 05



:అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లకు ఎదురుదెబ్బతో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కొత్త వ్యూహానికి తెరతీసినట్లు కథనాలు. 2028 అధ్యక్ష ఎన్నికలే టార్గెట్‌గా ట్రంప్‌పై అసంతృప్తి ఉన్న ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. ఇరాన్ యుద్ధం ముగింపు, ధరల నియంత్రణ, అమెరికా ఫస్ట్ విధానాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అయితే ట్రంప్‌కు వ్యతిరేకంగా కాదని ఆయన వర్గం స్పష్టం చేసింది.

డ్రగ్స్ దందాకు డెడ్ ఎండ్.. యువతకు పోలీసుల సేఫ్టీ మెసేజ్!

ఐఎఫ్‌హెచ్ఈ--ఫ్యూచర్ సిటీ పోలీసుల జాయింట్ ఆపరేషన్.. డ్రగ్స్ రహిత క్యాంపస్‌కు ప్రతిజ్ఞ!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 05: యువత భవిష్యత్తుతో ఆటలాడే డ్రగ్స్ మహమ్మారికి చెక్ పెట్టేందుకు ఐఎఫ్‌హెచ్ఈ, ఫ్యూచర్ సిటీ పోలీసులు జాయింట్‌గా రంగంలోకి దిగారు. క్యాంపస్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి, డీసీపీ యోగేష్ గౌతమ్, ఎస్పీ పి. సీతారాం డ్రగ్స్ అక్రమ రవాణా, సరఫరా నెట్‌వర్క్‌లపై వివరించారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ. వినయ్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్. విజయలక్ష్మి పాల్గొన్నారు. డాక్టర్ ఎస్. వేణుగోపాల్ రావు, ప్రొఫెసర్ విజయేందర్ కుమార్, ప్రొఫెసర్ సి.ఎస్. శైలజన్ విద్యార్థులకు అండగా నిలిచారు. ఏసీపీ బి. కిషన్, మొకిల ఎస్‌హెచ్‌వో ఎస్. శ్రీనివాస్ రెడ్డి, ఆర్. లక్ష్మణ్, సి. పద్మతో పాటు మొకిల పోలీస్ సిబ్బంది సేవలను అభినందించారు. నజారియా క్లబ్ కవరేజ్ పార్ట్‌నర్‌గా, ఐబీఎస్ ఐనానా క్లబ్ రిసోర్స్ పార్ట్‌నర్‌గా సహకరించాయి. చివర్లో విద్యార్థులు, అధ్యాపకులు, పోలీసులు డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని, సమాజంలో అవగాహన పెంచుతామని ప్రతిజ్ఞ చేశారు.

మెట్రో రైళ్లకు మోదీ సర్కార్ స్పీడు..

ఐదు నగరాల నుంచి 26 నగరాలకు దూకుడు!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 05:దేశంలో మెట్రో నెట్‌వర్క్ పరుగులు పెడుతోందని ప్రధాని మోదీ తెలిపారు. 2014లో 248 కిలోమీటర్లుగా ఉన్న మెట్రో మార్గాలు ఇప్పుడు దాదాపు 1,200 కిలోమీటర్లకు చేరాయని, 26 నగరాల్లో సేవలు అందుతున్నాయని వెల్లడించారు. రోజూ కోటి మందికి పైగా ప్రయాణమంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు. పుణెలో రూ.8,300 కోట్లతో నిర్మించిన 23 కిలోమీటర్ల పింక్ లైన్‌ను ప్రారంభించడంతో పాటు కొత్త ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పాల్గొన్నారు.

రాహుల్‌కు అమిత్ షా సవాల్..

వీధులు కాదు పార్లమెంటే అసలు ఫైటింగ్ అడ్డా!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 05:



మోదీతో బహిరంగ చర్చకు రాహుల్ డిమాండ్‌పై అమిత్ షా కౌంటర్ ఇచ్చారు. దమ్ముంటే పార్లమెంట్‌కు రావాలని, ప్రభుత్వ సమాధానాలు తట్టుకోలేరని ఎద్దేవా చేశారు. సభకు అడ్డుపడటం, బహిష్కరణలే కాంగ్రెస్ రాజకీయమని హర్యానా సభలో గరం అయ్యారు.

ఓటరు జాబితాకు ఈసీ కొత్త స్కెచ్..

ఆధార్ ఇవ్వకపోయినా ఓకే !

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 05



:ఏడు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణకు ఈసీ శ్రీకారం చుట్టింది. ఆధార్ వివరాలు ఇవ్వడం స్వచ్ఛందమేనని, ఇవ్వలేదని దరఖాస్తులు తిరస్కరించొద్దని ఆదేశించింది. నకిలీ ఓట్లు, డబుల్ ఎంట్రీలపై క్షేత్రస్థాయి విచారణకు ఆదేశాలు జారీ చేసింది. నవంబర్ 30న ముసాయిదా జాబితా, 2027 జనవరి 21న తుది జాబితా విడుదల చేయనున్నారు.

ట్రెండింగ్, క్రైం

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

పది మందికి టెన్షన్.. ముకేష్ భాయ్‌కి ఫుల్ జోష్!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 05:

బిగ్‌బాస్ తొమ్మిదో వారం నామినేషన్లలో పది మంది ఉండటంతో హౌస్‌లో టెన్షన్ షురూ అయింది. రోహిత్ షాక్ ఎలిమినేషన్‌తో లెక్కలన్నీ తలకిందులయ్యాయి. నామినేషన్‌లో లేకున్నా త్రిగుణ్ హవా మాత్రం నడుస్తోంది. అనధికారిక ఓటింగ్ సర్వేల్లో 32 శాతంతో ముకేష్ గౌడ్ టాప్‌లో దూసుకుపోతుండగా, 18 శాతంతో టెంపర్ వంశీ సెకండ్ ప్లేస్‌లో ఉన్నాడు. మిగతా కంటెస్టెంట్లలో ఎలిమినేషన్ భయం.. వచ్చే వారం కుటుంబ సభ్యుల సందడి ఉండటంతో ఈ వారం ఎవరి దుకాణం బంద్ అవుతుందోనని ఆడియన్స్‌లో ఉత్కంఠ నెలకొంది..



క్యాజువల్ లుక్‌లో.. రుహానీ శర్మ కిర్రాక్ పోజు!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 05: చారల స్వెటర్.. టీల్ రంగు షార్ట్స్‌లో రుహానీ శర్మ అదరగొట్టింది. ఇండోర్ ఫొటో షూట్‌లో హాయిగా, ప్రశాంతంగా పోజులిస్తూ సింపుల్ స్టైల్‌తో ఆకట్టుకుంది. ఆర్భాటం లేకున్నా తనదైన అందం, హుందాతనంతో కెమెరా ముందు మెరిసిపోయింది!



తెల్లని అరడీలలో.. రోజీ సర్దానా !

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 05:

రూఫ్‌టాప్‌పై రోజ్ సర్దానా సింపుల్ లుక్‌తో అదరగొట్టింది. తెల్లని దుస్తుల్లో హుందాతనం, ప్రశాంతమైన వాతావరణంలో అందాల సందడి.. కెమెరా ముందు తనదైన స్టైల్‌తో అబ్బురపరిచింది. సాదాసీదా వేషధారణలోనే సొగసులు చూపిస్తూ అభిమానుల మనసు దోచుకుంది!

గులాబీ గౌనులో.. దౌలత్ సుల్తానా !

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 05:

కుచ్చుల గులాబీ దుస్తుల్లో దౌలత్ సుల్తానా అందరి చూపుల్ని తనవైపు తిప్పుకుంది. ముదురు ఎరుపు నేపథ్యం.. వదులుగా ముడివేసిన కురులు.. హుందా ఫోజులతో ఫొటోలకు సరికొత్త అందం తెచ్చింది. సింపుల్ లుక్‌లోనే సొగసుల సందడి చేస్తూ అభిమానుల్ని కట్టిపడేసింది!



అర్జునుడి స్వాగ్‌కు ముహూర్తం ఫిక్స్.. చైతూ ఫ్యాన్స్‌కు ఫుల్ జోష్!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 05:

అక్కినేని నాగచైతన్య, మీనాక్షి చౌదరి జంటగా కార్తీక్ దండు తెరకెక్కిస్తున్న పౌరాణిక యాక్షన్ చిత్రం 'వృషకర్మ' సందడి షురూ అయింది భాయ్! ఈ నెల 7న 'స్వాగ్ ఆఫ్ అర్జున' అంటూ పవర్‌ఫుల్ పాటను విడుదల చేయనున్నారు. అజనీష్ బి. లోక్‌నాథ్ సంగీతం అదిరిపోనుందని చైతూ ఫుల్ కాన్ఫిడెన్స్ వ్యక్తం చేశారు. డిసెంబర్ 4న థియేటర్లలోకి సినిమా రానుండటంతో అభిమానుల్లో అప్పుడే పండగ జోష్ మొదలైంది!



పెళ్లికి ముందు పాఠాలు.. విడాకులకు చెక్ పెట్టే ప్లాన్లు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 05:

చదువుకు కోర్సులు.. ఉద్యోగానికి శిక్షణలు.. మరి పెళ్లికి ప్రిపరేషన్ ఏదీ భాయ్? ఇదే ఆలోచనతో గోవా కాలేజ్ ఆఫ్ హోమ్ సైన్స్ వినూత్నంగా 'మ్యారేజ్ రెడీనెస్' కోర్సు షురూ చేసింది. డిసెంబర్ లో 15 రోజుల పాటు దాంపత్య అవగాహన, నమ్మకం, బాధ్యతలు, భావోద్వేగ అనుబంధంపై పాఠాలు చెప్పనుంది. గోవాలో మూడు వేలకు పైగా వివాహ, విడాకుల పిటిషన్లు నమోదవడంతో ఈ కార్యక్రమానికి ప్రాధాన్యత పెరిగింది. పెళ్లికి ముందు ఖర్చులకే కాదు.. కాపురం నిలబెట్టుకునే కళకూ శిక్షణ అవసరమని గోవా చెప్పకనే చెబుతోంది!

విడాకులైనా.. బంధం తెగలే! మాజీ అత్తకు కోడలి అమ్మలాంటి ఆదరణ!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 05: చైనాలో లిన్ చేసిన పని ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.. పదేళ్ల క్రితమే భర్తతో విడిపోయినా, మాజీ అత్తతో అనుబంధం మాత్రం తెగలేదు. భర్త, మామ చనిపోవడంతో 70 ఏళ్ల వయసులో ఒంటరిగా మిగిలిన మాజీ అత్తను ఏకంగా వెయ్యి కిలోమీటర్లకు పైగా ప్రయాణించి తన ఇంటికి తీసుకొచ్చింది. సొంత కూతురిలా చూసుకున్న అత్తకు ఇప్పుడు తానే అమ్మలా అండగా నిలిచింది. ప్రస్తుత భర్త కూడా ఫుల్ సపోర్ట్ ఇచ్చాడు. విడాకులతో దాంపత్య బంధం ముగిసినా.. ప్రేమానుబంధాలకు విడాకులుండవని నిరూపించిన లిన్‌పై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు!

రామాయణం గ్రాండ్ షో.. విజువల్స్ అదుర్స్.. ఎమోషన్స్ కాస్త వీక్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 05:



నితీష్ తివారి తెరకెక్కించిన 'రామాయణం' భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన పౌరాణిక దృశ్యకావ్యం. రణ్‌బీర్ కపూర్ రాముడిగా హుందాగా మెప్పించగా, సీతమ్మగా సాయి పల్లవి సహజ నటనతో ఆకట్టుకుంది. రావణుడిగా యశ్ తెరపైకి వస్తే మాత్రం రౌద్రం, రాజసం రెండూ అదిరిపోయాయి! రావణుడి నేపథ్యంతో మొదలై రాముడి బాల్యం, సీతా కల్యాణం, అరణ్యవాసం, సీతాపహరణం వరకు కథ సాగుతుంది. భారీ దృశ్యాలు, అద్భుత ఛాయాగ్రహణం సినిమాకు పెద్ద ప్లస్. అయితే గ్రాఫిక్స్ హంగామాలో కొన్ని చోట్ల అసలైన భావోద్వేగాలు మిస్సయ్యాయి. కథనం కూడా అక్కడక్కడా నెమ్మదిగా సాగుతుంది. ప్లస్ పాయింట్లు: నటీనటులు, భారీ దృశ్యాలు, ఛాయాగ్రహణం, పాత్రల రూపకల్పన. మైనస్ పాయింట్లు: భావోద్వేగాల లోపం, నెమ్మదైన కథనం, కొన్ని చోట్ల బలహీనమైన నేపథ్య సంగీతం. తీర్పు: రామాయణాన్ని కొత్త తరానికి భారీ తెరపై పరిచయం చేసే ప్రయత్నం బాగుంది భాయ్.. దృశ్యవైభవానికి ఫిదా అవుతారు.. భావోద్వేగాల విషయంలో మాత్రం ఇంకాస్త ఆశిస్తారు!

ట్రంప్‌కు బ్లూ సునామీ షాక్.. ఓటమి ఒకవైపు.. మీమ్స్ మోత మరోవైపు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 05:



అమెరికా మిడ్‌టర్మ్ ఎన్నికల్లో డెమొక్రాట్ల దెబ్బకు ట్రంప్ రిపబ్లికన్లకు గట్టి షాక్ తగిలినట్లు కథనం చెబుతోంది. ప్రతినిధుల సభ, సెనేట్ రెండింట ్పైనా డెమొక్రాట్ల పట్టు అంటూ నెట్టింట 'బ్లూ సునామీ' ట్రెండింగ్ షురూ అయింది. ట్రంప్ వలస విధానాలపై సెటైర్లు, కృత్రిమ మేధతో వీడియోలు, పాత ఫొటోలతో మీమ్స్ వైరల్ అవుతున్నాయి. ఇరాన్ రాయబార కార్యాలయం పోస్టు కూడా చర్చనీయాంశమైంది. ట్రంప్ మాత్రం ఓటమికి తనను బాధ్యుడిని చేయొద్దంటూ సమర్థించుకున్నారు. అగ్రరాజ్యం లో రాజకీయ పోరు ఒకవైపు.. సోషల్ మీడి యాలో ట్రంప్ పరువు తీసే మీమ్స్ మరోవైపు భాయ్!

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396